## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి : వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి డిమాండ్





**గుంతకల్,జూలై27.అక్షరటైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరు హరి) :** గుంతకల్ పట్టణం నందు గల ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,గుంతకల్లు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,ఇన్‌చార్జ్ వై. వెంకట్రామిరెడ్డి సూచనలతో విద్యార్థి, యువజన విభాగం ఆధ్వర్యంలో వైవీర్ క్యాంప్ కార్యాలయంలో పోస్టర్ విడుదల కార్యక్రమం వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత చేసిన పోరాటాల నేపథ్యంలో నీట్ (NEET) పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ నియామకాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, ఆ వ్యవహారంపై పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో యువతకు హామీ ఇచ్చిన నెలకు ?3,000 నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని, అలాగే విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన, విద్యా దీవెన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 28వ తేదీన అనంతపురంలో విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన ర్యాలీలో విద్యార్థులు, నిరుద్యోగ యువత, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ విద్యార్థి, యువజన విభాగాల నాయకులు,పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు,వివిధ అనుబంధ విభాగాల నియోజకవర్గ అధ్యక్షులు, మహిళా, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువకులు,విద్యార్థులు పాల్గొన్నారు.




## మోడల్ స్కూల్ హాస్టల్ లో విద్యార్థులతో బలవంతంగా పనులు చేయిస్తున్న సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలి



**రాయదుర్గం,జూలై27.అక్షరటైమ్స్:-** రాయదుర్గం మోడల్ స్కూల్ హాస్టల్ లో విద్యార్థులతో బలవంతంగా వంట పనులు, ఊడ్చడం, చెత్త ఎత్తడం వంటి పనులు చేయిస్తున్న హాస్టల్ సిబ్బంది తీరును ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నాం.రాయదుర్గం మోడల్ స్కూల్ ప్రారంభమైనప్పటి నుండి హాస్టల్ విద్యార్థులతో రోజుకు ఇద్దరు, ముగ్గురు చొప్పున వంట పనులు చేయించడం, ఆవరణ ఊడ్చడం, చెత్త ఎత్తడం వంటి పనులు చేయిస్తున్నారు. ఈ విషయమై గతంలో నాయకులు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఇది నేడు కొత్తగా జరుగుతున్నది కాదు. ఎప్పటి నుండో జరుగుతున్న పనే అని విద్యార్థులు తమ తల్లిదండ్రుల వద్ద వాపోతున్నారు. "పనిచేసి ఒళ్ళు నొప్పులతో ఉన్నాం" అని తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఏడుస్తూ చెబుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి.హాస్టల్ లో స్కావెంజర్లు, స్వీపర్లు, వాచ్ మెన్ లు ఉన్నప్పటికీ వారి పనులు విద్యార్థులతో చేయిస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే "మాకు రాజకీయాల్లో పలుకుబడి ఉంది. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు. మేము ఎవరికీ భయపడము" అంటూ సిబ్బంది హాస్టల్ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ బెదిరిస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల నుండి వచ్చి చదువుకోవాలని, మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశతో తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్ స్కూల్ హాస్టల్ కు పంపితే, ఇక్కడ వారిని స్వీపర్లలా, స్కావెంజర్లలా అన్ని పనులు చేయిస్తూ విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు.ఈ విషయంపై ప్రిన్సిపల్ సమక్షంలోనే ఏఐఎస్ఎఫ్ , ఏ ఐ వై ఎఫ్ నాయకులు మధ్యాహ్నం 3 గంటల సమయంలో విద్యార్థులతో స్కూల్ లో అసెంబ్లీ నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులు తమతో బలవంతంగా పనులు చేయిస్తున్నారని నాయకుల వద్ద వెల్లడించారు. ఇదే విషయాన్ని ప్రిన్సిపల్ ని అడిగితే ఆయన సమాధానం చెప్పకుండా మాట దాటవేస్తున్నారు.

**మా డిమాండ్లు:**

1.విద్యార్థులతో బలవంతంగా పనులు చేయిస్తున్న హాస్టల్ సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలి.

2. ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

3. హాస్టల్ లో సరిపడా స్వీపర్లు, వంట సిబ్బందిని నియమించి విద్యార్థులకు కేవలం చదువుకునే వాతావరణం కల్పించాలి.ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే రాయదుర్గం మోడల్ స్కూల్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం.

## సుబ్రహ్మణ్యేశ్వరా కరుణించు తండ్రి.. రైతులపై దయ చూపండి

**పంపనూరులో వరుణ హోమం.. సహస్ర ఘటాభిషేకం**

**హోమం, పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత**

**పవిత్రజలాలతో స్వామి వారికి అభిషేకం**

**వర్షాలు కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి ఎమ్మెల్యే సునీత ఆకాంక్ష**





**అనంతపురం,జూలై27.అక్షరటైమ్స్:-** అనంతపురం జిల్లాలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో, శాస్త్రోక్తంగా వరుణయాగం నిర్వహించారు. గత కొన్ని రోజులుగా ఎల్-నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పంపనూరు క్షేత్రంలో "వరుణహోమం" - "సహస్ర ఘటాభిషేకం" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవాలయం నుంచి పవిత్ర జలాలను తీసుకొని గ్రామ బొడ్డు రాయి దగ్గరికి ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం బొడ్డు రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి, శ్రీ పరమేశ్వరునికి, శ్రీ పార్వతి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య సహస్ర ఘటాభిషేకం చేశారు. ఆలయంలో వెయ్యి కలశాలతో అభిషేకం చేశారు. పవిత్ర నదీ జలాలు, మంత్రాలతో అభిమంత్రించిన నీటిని వెయ్యి కలశాలలో నింపి.. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అభిషేకం చేశారు. ఆ తర్వాత లోక కల్యాణం కోసం, వర్షాలు బాగా కురవాలని, దేశం సుభిక్షంగా ఉండాలని వరుణ హోమం నిర్వహించారు. వర్షాలు బాగా కురవాలని, నీటి కటకటలు తొలగిపోవాలని హోమం చేశారు. వేద మంత్రాలు పఠిస్తూ అగ్నిలో నెయ్యి, ధాన్యం, ఇతర ద్రవ్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలు బాగా కురవాలని ఆకాంక్షించారు. ఇప్పటికే ఎల్-నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవకపోవడం వలన రైతులు ఆందోళనలు చెందుతున్నారన్నారు. రిజర్వాయర్లలో కూడా నీరు అనుకున్నంత మేర రావడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అత్యంత పవిత్రమైన పంపనూరులో వరుణయాగం, సహస్ర ఘటాభిషేకం కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కృప వలన వర్షాలు బాగా కురవాలని.. పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల వేళ ముదిగుబ్బ మండలంలో వైసిపికి షాక్

**మర్తాడు పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు టిడిపిలోకి చేరికలు**

**ధర్మవరం టిడిపి ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో చేరికలు**

**రెండేళ్ల పాలనలో జరిగిన కార్యక్రమాలు చూసి పార్టీలోకి వస్తున్నారన్న శ్రీరామ్**



**ముదిగుబ్బ,జూలై27.అక్షరటైమ్స్:-** స్థానిక సంస్థల ఎన్నికల వేళ ధర్మవరం నియోజకవర్గం, ముదిగుబ్బ మండలంలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. మర్తాడు పంచాయతీ ఎస్.బండ్లపల్లికి చెందిన పలువురు వైసిపి నాయకులు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన జె.నారాయణస్వామి, జే.ఆదినారాయణ, పి.ఆదినారాయణ, చిన్న నారాయణ, నడిపి నారాయణ, జే.అదెప్ప, పి.నారాయణస్వామితో పాటు మొత్తం 38 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో శ్రీరామ్ వారందరికీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మనోహర్, ఎస్.బండ్లపల్లి గ్రామ స్థానిక నాయకులు అంకె కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి వచ్చినట్లు నాయకులు తెలిపారు. పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కోసం ఇక నుంచి కష్టపడి పని చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో సొంత పార్టీ నాయకులకు కూడా న్యాయం జరిగిన పరిస్థితి లేదన్నారు. అందుకే చాలామంది నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత ఉంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు.

## 58వ బూత్ పరిధిలో టీడీపీ డోర్ టు డోర్ కార్యక్రమం

**ఇంటింటికీ వెళ్లి పార్టీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన**

**తుమ్మల మనోహర్**



**ముదిగుబ్బ,జూలై27.అక్షరటైమ్స్:-** ముదిగుబ్బ మండలంలోని 58వ బూత్ పరిధిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ తుమ్మల మనోహర్ పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ విధానాలు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించడంతో పాటు, రాబోయే రోజుల్లో నియోజకవర్గం మరియు మండల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టనున్న చర్యలను ప్రజలకు తెలియజేశారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని సంబంధిత నాయకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకోవడం ద్వారా పార్టీ కార్యకర్తలు ప్రజలతో మరింత సన్నిహిత సంబంధాలను ఏర్పరుచుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించడంతో పాటు, ప్రజల అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, సూచనలను నమోదు చేసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జ్ మల్లెల నారాయణస్వామి, ముదిగుబ్బ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, బూత్ కన్వీనర్ నరసింహ, గోపాల్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు రాధమ్మతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేశారు.

## ప్రజలతో మమేకమైన పల్లె సింధూర, పల్లె రఘునాథ్ రెడ్డి

**కూటమి రెండేళ్ల పాలనపై కేసాపురంలో ఇంటింటి ప్రచారం**



**పుట్టపర్తి,జూలై27.అక్షరటైమ్స్:-** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయోత్సవాల సందర్భంగా కొత్తచెరువు మండలం కేసాపురం గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా గ్రామస్థులతో వారు ఆప్యాయంగా మమేకమయ్యారు. ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని వారు పేర్కొన్నారు.

## మహిళా న్యాయవాదుల కోసం ప్రత్యేక బార్ అసోసియేషన్ గది ప్రారంభం

**గుత్తి అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్వకేట్ శ్రీకాంత్ రెడ్డి చొరవకు ప్రశంసలు**



**గుత్తి,జూలై27.అక్షరటైమ్స్:-** అనంతపురం జిల్లా గుత్తి కోర్టులో మహిళా న్యాయవాదుల సౌకర్యార్థం ప్రత్యేక బార్ అసోసియేషన్ గదిని ఏర్పాటు చేసి సోమవారం ఘనంగా ప్రారంభించారు. మహిళా న్యాయవాదులకు మెరుగైన పని వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో గుత్తి అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్వకేట్ శ్రీకాంత్ రెడ్డి తీసుకున్న చొరవకు న్యాయవాదుల నుంచి ప్రశంసలు లభించాయి. ఈ ప్రత్యేక బార్ అసోసియేషన్ గదిని అదనపు ఆరవ జడ్జి శంకరరావు, జడ్జి విజయ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి శ్వేత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయస్థానాల్లో మహిళా న్యాయవాదులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి కోర్టుకు చెందిన న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా న్యాయవాదులకు ప్రత్యేక గది ఏర్పాటు కావడం హర్షణీయమని అభిప్రాయపడ్డారు. న్యాయవాదుల సంక్షేమం, సౌకర్యాల అభివృద్ధికి అడ్వకేట్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని అధ్యక్షుడు అడ్వకేట్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లలకు బేబీ కిట్ల పంపిణీ




**అనంతపురం, జూలై 27. అక్షరటైమ్స్:-** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ మల్లీశ్వరి చేతుల మీదగా చిన్నారులకు బేబీ కిట్ల పంపిణీ చేశారు. సోమవారం ట్రస్టు సభ్యులు కల్లుమడి రవీంద్రనాథ్ సతీమణి రమాదేవి పుట్టినరోజు, అలాగే శివరాజ ప్రసాద్, శశికళ దంపతుల కుమార్తె నిర్విఘ్న సాయి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి సహాయం అందించారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన చిన్న పిల్లలకు బేబీ దుస్తులతో పాటు 5 రకాల వస్తువులను అందించామన్నారు. దాదాపు 40 మంది చిన్నారులకు ఈ బేబీ కిట్లు అందించామని తెలిపారు.. అవసరంలోనూ ఆపదలోనూ ఉన్నవారికి వీలున్న ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో సహాయం చేయాలని కోరారు. ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు, చిన్న పిల్లలకు, విద్యార్థుల చదువుకు ఇలా అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ట్రస్ట్ నిర్వహణకు కృషి చేస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, అనంతపురం, కళ్యాణదుర్గం రోడ్డు శ్రీ శారద బుక్ స్టాల్ యజమాని శివ రాజ ప్రసాద్, డాక్టర్ శ్రీహరిని, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దొరిగల్లు గ్రామంలో ఇంటింటా ప్రచారం

**ప్రజలకు పార్టీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన**



**ముదిగుబ్బ,జూలై 27.అక్షరటైమ్స్:-** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండల పరిధిలోని దొరిగల్లు గ్రామంలో 46వ బూత్ పరిధిలో డోర్-టు-డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి పార్టీ విధానాలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరేలా వివరించాలని నాయకులు కార్యకర్తలకు సూచించారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యోగివేమన డ్యామ్ వైస్ చైర్మన్ లెజెండ్ శివయ్య, గొరవ చిన్న రాములు, ఎస్సీ సెల్ మండల నాయకుడు నరసింహ, గవర్నమెంట్ స్కూల్ వైస్ చైర్మన్ రామాంజి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారమే

# లక్ష్యం ఎంపీడీవో హాజీ వలీ

**సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు హాజరు**

**కావాలి: ఎంపీడీవో హాజీ వలీ**



**ముదిగుబ్బ,జూలై27.అక్షరటైమ్స్:–** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఈ నెల 28వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు ముదిగుబ్బ మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో హాజీ వలీ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో హాజీ వలీ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, సంబంధిత శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు. తమ తమ గ్రామాలు, పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశంలో ప్రస్తావించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్యుత్, విద్య, వైద్యం, వ్యవసాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను సమావేశంలో చర్చించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను కేవలం సమావేశంలో ప్రస్తావించడమే కాకుండా, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సూచించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే మండలంలోని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తున్న పత్రికా విలేఖరులు కూడా సర్వసభ్య సమావేశానికి తప్పక హాజరు కావాలని ఎంపీడీవో హాజీ వలీ కోరారు. సమావేశంలో చర్చించే ప్రజా సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకునే నిర్ణయాలను ప్రజలకు తెలియజేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు.

### మైనార్టీలకు చేరువగా బీజేపీ..

# సంస్థాగత బలోపేతంపై దిశానిర్దేశం

**బీజేపీ మైనార్టీ మోర్చాలో బార్ ఇంతియాజ్ అహ్మద్ సేవలకు గుర్తింపు**

**ఘనంగా బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం**

**పార్టీ విస్తరణకు కార్యాచరణ రూపొందించిన నాయకత్వం**



**కదిరి,జులై27.అక్షరటైమ్స్:–** భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి మైనార్టీ మోర్చా నాయకులు, కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై సంస్థాగత బలోపేతం, మైనార్టీలలో పార్టీ విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. మైనార్టీ వర్గాల విశ్వాసాన్ని చూరగొనేలా ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలు చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి వివరించేలా నాయకులు కృషి చేయాలని సూచించారు. బీజేపీ రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ భాషా మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధి, సామాజిక సాధికారతకు పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫైరోజ్ ఖాన్ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ విస్తరణ, మండల, జిల్లా స్థాయిలో మోర్చా కార్యకలాపాలను మరింత చురుకుగా నిర్వహించే అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బార్ ఇంతియాజ్ అహ్మద్, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు దస్తగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి నబి రసూల్తో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం ముగింపులో పార్టీ బలోపేతానికి సమష్టిగా పనిచేయాలని, మైనార్టీల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఘనంగా ఏపీ నూర్‌బాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎస్.బాజీ జన్మదిన వేడుకలు



**ముదిగుబ్బ,జూలై27.అక్షరటైమ్స్:–** మండల పరిధిలోని నాగులగుబ్బల సమీపంలో ఏపీ నూర్‌బాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎస్. బాజీ జన్మదిన వేడుకలను సోమవారం సంఘం నాయకులు, సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ కేక్‌ను అందరికీ పంచిపెట్టారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ దూదేకుల సామాజిక వర్గాన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలని కోరారు. చట్టసభల్లో ఇప్పటివరకు దూదేకులకు తగిన ప్రాతినిధ్యం కల్పించలేదని, రాజకీయ పార్టీలు దూదేకులను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దూదేకుల అభివృద్ధికి రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు మోదిన్ భాషా, జమాల్ బాషా, టోపీ సాబ్, రహంతుల్లా, హుస్సేన్ పీరా, చిన్న ముస్తఫా, బాబ్జాన్, పెద్ద ఉత్తప్ప తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా కాలనీలో మసీదు కోసం స్థలం కేటాయించాలని ఆర్డీవోకు వినతి




**ముదిగుబ్బ,జూలై27.అక్షరటైమ్స్:–** ముదిగుబ్బ మండలానికి చెందిన మైనారిటీ నాయకులు, ప్రజలు ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు మాట్లాడుతూ.. ముదిగుబ్బ పట్టణంలోని కస్తూరిబా కాలనీలో దాదాపు 50 మైనారిటీ కుటుంబాలు నివాసం ఉంటున్నాయని తెలిపారు. కాలనీకి సమీపంలో మసీదు లేకపోవడంతో ప్రార్థనల కోసం సుమారు రెండు కిలోమీటర్ల దూరంలోని పట్టణంలోకి వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున అధికారులు స్పందించి కస్తూరిబా కాలనీలో మైనారిటీ సోదరుల కోసం మసీదు నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఆర్డీవో రాంభూపాల్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం టౌన్ సీఐటీయూ కార్యదర్శి అయూబ్ రఫీ, ఆవాజ్ నాయకులు బాబ్జాన్, సీపీఎం నాయకులు పెద్దన్న, నూర్ మహ్మద్‌తో పాటు సుమారు 20 మంది మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# మల్లేపల్లి పంచాయతీలో రెండేళ్ల నమ్మకం'

# ఇంటింటి ప్రచారం -ప్రజల నుంచి విశేష స్పందన

**సూపర్ సిక్స్ హామీల అమలును ప్రజలకు వివరించిన టీడీపీ శ్రేణులు**

**కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన టీడీపీ నాయకులు**



**ముదిగుబ్బ,జూలై27.అక్షరటైమ్స్:–** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం మల్లేపల్లి పంచాయతీ పరిధిలోని 93, 94, 95, 96 బూత్‌లలో రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి -- సంక్షేమం" పేరుతో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలను వివరించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాలపై ప్రజలు ఆసక్తిగా విని సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ముదిగుబ్బ టీడీపీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ నెం.3 ఇంచార్జి చినగాని నరసింహ యాదవ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్ల కాలంలో అందించిన సుపరిపాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలలో ఇప్పటికే 90 శాతానికి పైగా హామీలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి విశేష ఆదరణ, మంచి స్పందన లభించిందని అన్నారు. కార్యక్రమంలో ముదిగుబ్బ టీడీపీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ నెం.3 ఇంచార్జి చినగాని నరసింహ యాదవ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కోనా రవీంద్ర, ఐటీడీపీ మండల అధ్యక్షులు మీసాల రాజు, మల్లేపల్లి పంచాయతీ టీడీపీ అధ్యక్షులు పాలెం రాఘవ, తప్పెటవారిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు పెరుగు రామచంద్ర, వడ్డీక్రింద తండా టీడీపీ అధ్యక్షులు శంకర్ నాయక్, సీనియర్ నాయకులు చలమప్ప, బూత్ కన్వీనర్లు గంగమోహన్, శంకరయ్య, సాయి, చిన్న వెంగముని, తలుపుల చిన్న శ్రీనివాసులు, ఎన్. బాలిరెడ్డి, కత్యం వెంకటకృష్ణ, సాకే కృష్ణయ్య, చిన్నగాని రామాంజనేయ యాదవ్, వడ్డే రమణయ్య, మోతీలాల్ నాయక్, రమణ నాయక్, నగేష్ నాయక్, రాజా రాము తదితరులతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మల్లేపల్లి, తప్పెటవారిపల్లి, కొండగట్టుపల్లి పంచాయతీల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు ఆకుతోటపల్లిలో వెలసిన మారెమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి బూత్ పరిధిలో ప్రజలను నేరుగా కలుసుకుని ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం ద్వారా పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

# జంబులబండ పాఠశాలను సందర్శించిన బాలల హక్కుల కమిషన్ సభ్యులు

**విద్యార్థులకు డా" శ్రీనివాస మూర్తి దిశానిర్దేశం**

**జడ్పీ పాఠశాల అభివృద్ధిపై సమీక్ష**

**విద్యార్థులతో మమేకమైన కమిషన్ సభ్యులు**





**గుడిబండ,జూలై27.అక్షరటైమ్స్:–** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డా. డి. శ్రీనివాస మూర్తి తన స్వగ్రామమైన జంబులబండ జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఆత్మీయంగా మమేకమై విద్యా పరిస్థితులను పరిశీలించారు. పాఠశాల విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన ఆయన వారి అభ్యాస స్థాయి, విద్యా ప్రగతి, భవిష్యత్ లక్ష్యాలు, క్రమశిక్షణ, నైతిక విలువలు వంటి అంశాలపై చర్చించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని కష్టపడి చదివి, సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థులలో పర్యావరణ పరిరక్షణపై బాధ్యత, సైబర్ భద్రతపై అవగాహన, బాలల హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై డా. శ్రీనివాస మూర్తి వివరించారు. ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువుపై దృష్టి పెట్టాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశమైన ఆయన పాఠశాల విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల, హాజరు శాతం పెంపు, పాఠశాల పరిశుభ్రత, క్రీడా కార్యక్రమాలు, మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడం ద్వారా వారి భవిష్యత్‌కు బలమైన పునాది వేయవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీనాథ్, బూదిపల్లి జయరాం, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. తన విద్యా జీవితానికి పునాది వేసిన జంబులబండ జడ్పీ ఉన్నత పాఠశాలను తిరిగి సందర్శించడం ఎంతో ఆనందం, ఆత్మసంతృప్తిని కలిగించిందని డా. డి. శ్రీనివాస మూర్తి తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

# బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

**టైప్-4 కేజీబీవీ భవనం ప్రారంభించిన ప్రముఖులు**







**గుడిబండ,జూలై27.అక్షరటైమ్స్:–** గుడిబండ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన టైప్-4 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) హాస్టల్ భవనాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. మడకశిర శాసనసభ్యులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టీటీడీ బోర్డు సభ్యులు ఎం.ఎస్. రాజు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ డి. శ్రీనివాస మూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ సంయుక్తంగా హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని బాలికలకు మెరుగైన విద్య అందించడంతో పాటు సురక్షితమైన వసతి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కేజీబీవీ పాఠశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు. విద్యార్థినులు చదువులో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించేలా అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అనంతరం నాయకులు నూతన హాస్టల్ భవనంలోని గదులు, వంటశాల, భోజనశాల, ఇతర వసతులను పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం, వసతి అందించాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమాజ అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని అన్నారు. కేజీబీవీ ద్వారా పేద, గ్రామీణ ప్రాంత బాలికలకు మంచి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ డి. శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల పరిరక్షణతో పాటు వారికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. బాలికలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప, జీసీడీవో అనిత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. నూతన హాస్టల్ భవనం అందుబాటులోకి రావడంతో గుడిబండ మండలంతో పాటు పరిసర ప్రాంతాల బాలికలకు మరింత మెరుగైన విద్యా వసతులు అందనున్నాయి.

**ఖాతాలో నగదు.. చేతికి అందని వైనం**

**రూ.39 వేలు జమ.. తీసుకోలేని పరిస్థితి**

**డ్వాక్రా రుణాల పేరుతో డబ్బుల నిలిపివేత ఆరోపణలు**

# తల్లికి వందనం డబ్బులపై ఆంక్షలు?



**మడకశిర,జూలై27.అక్షరటైమ్స్:–** తల్లికి వందనం పథకం కింద ప్రభుత్వం జమ చేసిన నగదును లబ్ధిదారులు తీసుకునే విషయంలో కొన్ని బ్యాంకుల్లో ఆంక్షలు విధిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా డ్వాక్రా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళల ఖాతాలను ఓల్డ్‌లో ఉంచడంతో వారు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. పిల్లల విద్య అవసరాల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని వెంటనే వినియోగించుకోవాల్సిన సమయంలో బ్యాంకుల్లో నగదు నిలిపివేయడంతో అవసరాలకు డబ్బులు తీసుకోలేకపోతున్నామని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మడకశిర పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో ఖాతాదారురాలైన 7వ వార్డు న్యూ ఎస్సీ కాలనీకి చెందిన ముత్యాలమ్మ అనే మహిళకు ఈ ఏడాది తల్లికి వందనం పథకం కింద ముగ్గురు పిల్లలకు రూ.39 వేల నగదు జమ అయింది. ఆమె భర్త మూడు సంవత్సరాల క్రితం మృతి చెందడంతో కుటుంబ బాధ్యత మొత్తం ఆమెపైనే ఉంది. ముత్యాలమ్మ డ్వాక్రా సంఘంలో సభ్యురాలిగా ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొంతకాలంగా సంఘానికి చెల్లింపులు చేయలేకపోయింది. దీంతో సంఘం రుణం కింద రూ.33 వేల బకాయి ఉన్నట్లు బ్యాంకు సిబ్బంది చెబుతున్నారని ఆమె తెలిపింది. తల్లికి వందనం డబ్బులు తీసుకునేందుకు మూడు రోజులుగా బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా, ముందుగా బకాయి మొత్తం చెల్లిస్తేనే నగదు ఇస్తామని బ్యాంకు అధికారులు చెబుతున్నారని ఆమె వాపోయింది. తనకు వచ్చిన రూ.39 వేలలో కొంత మొత్తం తీసుకుని పిల్లలకు బట్టలు, స్కూల్ బ్యాగులు కొనుగోలు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరినా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఇదే పరిస్థితి పలువురు మహిళలకు ఎదురవుతోందని, ప్రభుత్వం విద్య కోసం అందిస్తున్న సాయం బ్యాంకుల్లోనే నిలిచిపోకుండా లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు. ఈ విషయంపై ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## రెండేళ్ల నమ్మకం,అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్



**రాయదుర్గం,జూలై27.అక్షరటైమ్స్:–** శాసనసభ్య డు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు వార్డు ఇన్చార్జ్ మాజీ పురపాలక సంఘ సభ్య డు పోరాళ్ళ ధనార్జునా ఆధ్వర్యంలో "రెండేళ్ల నమ్మకంలిఅభివృద్ధి సంక్షేమంలి"కార్యక్రమములో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్లు ఆటో డ్రైవర్లకు అందిస్తున్న సేవలు తల్లికి వందనం"మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణంచమన ఇల్లు మన గౌరవంచఅన్నదాత సుఖీభవ ప్రభుత్వం చేపట్టిన ఇతర సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించడం జరిగినది రాబోవు రోజులలో ప్రభుత్వం ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలు కూడా చేపట్టి ప్రజలకు అనుకూలము కూడా కలగ చేస్తామని కూడా విజ్ఞప్తి చేయడమైనది ప్రజలకు మన పథకాలు గురించి వివరించినందుకు వారు చాలా సంతోషాన్ని వ్యక్తపరిచారు తమరికి సంక్షేమ పథకాలు అందిన దో లేదో తెలుసుకొని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడమైనదిని తెలియజేయడమైనది ఈ కార్యక్రమములో బిఎల్ఎ పి గోవర్ధన్ మైనార్టీ అధ్యక్షులు పకీర్ జావీద్ కాంబ్లీ రాజశేఖర్ నాయకుల ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం వర్ధంతి



**యాడికి,జులై27.అక్షరటైమ్స్:–** మండలంలోని రాయలచెరువు గ్రామంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి, డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్. భాస్కర్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు, యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ, సాధారణ కుటుంబం నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన డాక్టర్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. యువత పెద్ద కలలు కనాలని, కష్టపడి వాటిని సాకారం చేసుకోవాలని ఆయన ఇచ్చిన సందేశం నేటికీ ఎంతో ప్రేరణనిస్తోందన్నారు. సమాజ సేవ, విద్య, దేశభక్తి, నిజాయితీ వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి లయన్ ఎన్. రామకృష్ణతో పాటు క్లబ్ సభ్యులు రవికుమార్ రెడ్డి సత్యనారాయణ, రంజిత్, ప్రసాద్ మురళీకృష్ణ రాజశేఖర్ అల్లా బకాష్ ఇస్మాయిల్, నారాయణ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ ఏ. పి. జె. అబ్దుల్ కలాం గారికి ఘన నివాళులు అర్పించారు.

# కసాపురం గ్రామంలో రెండేళ్ల నమ్మకం సంక్షేమం,అభివృద్ధి" డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు



**గుంతకల్,జూలై27.అక్షరటైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరు హరి) :** గుంతకల్ పట్టణం నందు గల కసాపురం గ్రామం నందు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు, జిల్లా ఈ సందర్భంగా డాక్టర్ పత్తి హిమబిందు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుంతకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మార్గదర్శకత్వంలో, గుంతకల్లు టీడీపీ ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి నాయకత్వంలో, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు కసాపురం గ్రామంలో నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి" డోర్ టు డోర్ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పత్తి హిమబిందు , గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుంతకల్లు టీడీపీ ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి తో పాటు కసాపురంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కసాపురం గ్రామంలోని మొదటి వార్డులో నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమంలో ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వారి సమస్యలు, సూచనలు తెలుసుకుని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇదే ప్రజల ఆశీర్వాదంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థుల విజయానికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మనూరు వెంకటేష్, మండల కన్వీనర్, మండల స్థాయి నాయకులు, క్లస్టర్ మరియు యూనిట్ ఇన్‌చార్జులు, టీడీపీ బీఎల్‌ఏలు, అనుబంధ సంఘాల కమిటీ నాయకులు, తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం దగ్గర సిపిఐ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో నీట్ లీకేజ్ వల్ల మృతి చెందిన విద్యార్థులకు కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి గట్టించడం జరిపిన సిపిఐ నాయకులు

**గుంతకల్,జూలై27.అక్షరటైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరు హరి) :** గుంతకల్ పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నీట్ లీకేజ్ వల్ల మృతి చెందిన విద్యార్థులకు కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి కార్యక్రమం జరిపిన సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ.నీట్ పరీక్షలు రాయడం వల్ల పది రకాల డాక్టర్ల ఉద్యోగాలలోకి ప్రవేశం దొరుకుతుందని ,10 రాష్ట్రాల నుండి 1,35000 కాళీ ఉన్న అక్కడ పోస్టు కు 22 లక్షల 95,000 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు (1ఈస్ట్ 17) . విద్యార్థుల తల్లిదండ్రులు నీట్ పరీక్ష కోసం ఆఫ్లైన్ కోచింగ్ ,ఆన్లైన్ కోచింగ్ లకు అప్పులు చేసి లక్షలాది రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. 2026 మే 3 వ తారీఖున జరగవలసినటువంటి నీట్ పరీక్షలు 5 రోజులు ముందుగానే రాజస్థాన్ రాష్ట్రంలో పేపర్ లీకేజ్ అయింది .లీకు ముఖ్యమైన వారిని వదిలేసి 47 మంది అధికారులను తొలగించడం జరిగింది.అంతకుముందు ఎన్డీఏ ప్రభుత్వం లో 2015, 2016, 2021, 2024 సంవత్సరాల్లో నీట్ పేపర్ లీకేజీ అయినవి అని పుకార్లు రావడం జరిగింది.( NTA)( నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ)ని రద్దు చేసి బాధ్యతలు రాష్ట్రాలకి అప్పజెప్పాలి. సోనం వాంఛన్ 26 రోజులు ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోవడం జరిగింది . ఈ ఉద్యమం 49 రోజులు కాలం పోరాటం కొనసాగింది. పది రాష్ట్రాల్లో నీట్ ఎగ్జాం రాయడం జరిగింది. ప్రత్యక్షంగా 21 మంది విద్యార్థులు చనిపోతే, ప్రభుత్వ రికార్డు 12 మందిని చూపుతుంది.ఉత్తరప్రదేశ్ చెందినటువంటి ఒక వ్యక్తి ఢిల్లీలో వ్యాపారి చేసుకుంటున్నడు ఉద్యమంలో పాల్గొన్నటువంటి కొద్ది మంది విద్యార్థులకు 36 రోజులు భోజనాలు సరఫరా చేస్తే, ఢిల్లీ పోలీస్ వారు ఉత్తర ప్రదేశ్ పోయి ఆ వ్యాపారి కుటుంబ సభ్యుల పై అనేక కేసులు బనాయించడం జరిగింది. సర్వే పూర్తి స్థాయిలో చేయించి, చనిపోయిన విద్యార్థికి ఒక్కొక్కరికి కోటి రూపాయలు నష్టపరిహారం. విద్యార్థుల పైన పెట్టిన కేసును ఎత్తివేయాలి . డూప్లికేట్ పోలీస్ అధికారులను కఠినంగా శిక్షించాలి. అదేవిధంగా మన రాష్ట్రంలో ఈ మధ్య జరిగిన డీఎస్సీ పరీక్షల్లో లీకేజ్ విషయం పెద్ద ఎత్తున అ రాష్ట్రంలో దుమారం అవుతుంది. దీనిపైన విద్యాశాఖ మంత్రి మినిస్టర్ నారా లోకేష్ నిర్ధారణ చేసి విద్యార్థులకు ఇవ్వాలని, లేదంటే రాజీనామా చేయాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నారు. ఈ



కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మురళీకృష్ణ ఏ ఐ టి యు సి మండల కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లయ్య, అధ్యక్షుడు సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, ఏఐవైఎఫ్ నందు సిపిఐ శాఖ కార్యదర్శి కత్తి సీన శంకరప్ప గురు స్వామి సిపిఐ నాయకులు దౌల ఆటో యూనియన్ నాయకులు అంజి క్రాంతి మునిసిపల్ పబ్లిక్ హెల్త్ వర్కర్స్ బాత్రూం పాత గుంతకల్లు అమ్మాలి యూనియన్ ట్రాన్స్పోర్ట్ అమాలి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 396 రద్దు చేయాలని డాక్యుమెంట్ రైటర్లు చేస్తున్నటువంటి పెన్ డౌన్ దీక్షా కార్యక్రమాన్ని కి సంఘీభావం తెలుపుతున్న

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి**





**గుంతకల్,జులై27.అక్షరటైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరు హరి) :** గుంతకల్ పట్టణంలో జీవో నెంబర్ 396 రద్దు చేయాలని డాక్యుమెంట్ రైటర్లు చేస్తున్న వంటి పెన్ డౌన్ దీక్ష చేపడుతున్న కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతున్న వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూ గుంతకల్ వైసీపీ మాజీ ఎమ్మెల్యే వై వెంకట రామిరెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్ పట్టణం నందు సబ్ రిజిస్టర్ ఆఫీస్ దగ్గర సమ్మెలో కూర్చున్నటువంటి డాక్యుమెంట్ రైటర్స్ కు అందరికీ కూడా మద్దతు తెలపడం జరిగింది అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డాక్యుమెంట్ రైటర్స్ ల యొక్క హక్కులను కాలరాసే వారి యొక్క ఉపాధిని కొల్లగొట్టే జీవో నెంబర్ 396 ను కూటమి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వారికి న్యాయం జరగాలని మరియు మద్దతు తెలియజేసి సంఘీభావం తెలియజేసిన వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి. అలాగే ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల కన్వీనర్లు నాయకులు వివిధ అనుబంధ సంఘాల నియోజకవర్గ అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనారోగ్యంతో తల్లిని కోల్పోయిన సుబ్బు

**వైయస్సార్సీపి మానవతా దృత్పదముతో 10,000 ఆర్థిక సహాయం**



**పామిడి/గార్లదిన్నె,జులై27.అక్షరటైమ్స్:-** గార్లదిన్నె మండలంలోని కల్లూరు ఆర్ఎస్ గ్రామపంచాయతీ పరిధిలోని అగ్రహారం కాలనికి చెందిన అరవ నీలావతి అనారోగ్యంతో మృతిచెందారు. ఈనేపథ్యంలో ఆమె కుమారుడు సుబ్బుకు వైఎస్సార్‌సీపీ గార్లదిన్నె మండల ప్రధాన కార్యదర్శి చీమల శ్రీనివాసులు,మరియు కల్లూరు ఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు విభూది గాంధీ రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సుబ్బును ఓదార్చి, అధైర్యపడవద్దని, పార్టీ ఎల్లప్పుడూ నీకు నీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో సద్దల పుల్లన్న, మహమ్మద్ రఫీ, రఘు, రాజకుల్లాయప్ప, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వర్షం కోసం రైతుల పాదయాత్ర



**పెద్దవడుగూరు,జులై27.అక్షరటైమ్స్:-** వర్షాలు కురిసి పంటలు కాపాడాలని కోరుతూ పెద్దవడుగూరు మండల రైతులు, గ్రామస్థులు శివాలయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం. భజన కీర్తనలతో ఏడు గ్రామాలకు పాదయాత్ర చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభంలో కురిసిన స్వల్ప వర్షాలతో పెద్దవడుగూరు మండల రైతులు వేలాది ఎకరాల పంటలను సాగు చేశారు. అయితే పంటలు నాటిన తర్వాత ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం, తీవ్రమైన ఎండలు, ఈదురుగాలుల కారణంగా పంటలు ఎండిపోయే పరిస్థితికి చేరుకోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది ఈ నేపథ్యంలో పుష్కలంగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులకు మంచి దిగుబడులు రావాలని, సాగు నీరు, తాగునీరు, పశువులకు మేత, తాగునీటి కొరత లేకుండా వరుణదేవుడు కరుణించాలని అన్నారు

# మున్సిపల్ స్కూల్ స్వీపర్లకు బకాయి పడ్డ తొమ్మిది నెలల వేతనాలను తక్షణమే అందించాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున డిమాండ్**




**రాయదుర్గం,జూలై27.అక్షరటైమ్స్:-** రాయదుర్గం పట్టణ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు2025 అక్టోబర్ నెల నుండి 2026 జూన్ నెల( 9 నెలలు) వేతనాలను తక్షణమే మంజూరు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి .మల్లికార్జున మున్సిపల్ కమిషనర్ వి. దివాకర్ రెడ్డి కిసోమవారం కార్మికులతో కలిసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, చాలీచాలని వేతనాలతో జీవించే స్కూల్ స్వీపర్లకు 9 నెలల వేతనాలను బకాయిలుగా ఉంచితే ఆ కార్మికులు వారి కుటుంబాలను ఏ విధంగా పోషించుకుంటారో మున్సిపల్ అధికారులే సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. వారికి ఇస్తున్న నాలుగువేల రూపాయల వేతనాన్ని కూడా ఇలా నెలలో కొద్ది బకాయిలు ఉంచడానికి సిఐటియు తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ఇచ్చే అరకొర వేతనం కూడా ప్రతి నెల సక్రమంగా ఇవ్వకపోవడం వలన స్వీపర్లు అధిక వడ్డీలకు అప్పులు చేసి మరీ వారి కుటుంబాలను పోషించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదనను వ్యక్తం చేశారు. అదేవిధంగా వీరికిస్తున్న 4 వేతనం చాలా అన్యాయమైన వేతనమని కావున వీరికి మున్సిపల్ కార్మికులతో సమానంగా 21 వేల రూపాయలను కనీస వేతనంగా ఇవ్వాలని, వీరికి కూడా పి ఎఫ్, ఏసీ సౌకర్యం కల్పించాలని, యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనికి స్పందించిన కమిషనర్ త్వరలోనే స్వీపర్లకు బకాయి పడ్డ తొమ్మిది నెలల వేతనం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల, కళాశాల శానిటేషన్ వర్కర్స్ ( స్కూల్ ఆయా) యూనియన్ నాయకులు శంకర్ రామంజి నోమన్ స్వాతి శివ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి శ్రీకారం



**పామిడి,జూలై27.అక్షరటైమ్స్:-** పామిడి మేజర్ పంచాయతీ పరిధిలోని కొండాపురంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం మండల వ్యాప్తంగా సోమవారం నుంచి 45 రోజుల పాటు నిర్వహించనున్న టిడిపి సీనియర్ నాయకులు ప్రభాకర్ చౌదరి, మండ్ల శ్రీనివాసులు, మండ్లరాజు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పామిడి పంచాయతీలోని పి.కొండాపురం 1వ వార్డు ఎస్సీ కాలనీలో కార్యక్రమాన్ని చేపట్టారు.గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాలు, మరియు ఆయన తనయుడు పామిడి--గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు టీడీపీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థులను అన్ని స్థానాల్లో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులు బాధ్యతాయుతంగా పనిచేస్తూ ఇంటింటికీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభాకర్ చౌదరి,బొమ్మా మోహన్ కృష్ణ, మండ్లశ్రీనివాసులు మండ్లరాజు,హుస్సేన్ పీరా, మునగల ప్రసాద్, బాలరాజు, రామాంజనేయులు, బాబావలి, పోలింగ్ బూత్ ఇంచార్జ్ మధు,మునగాల జయరాం, సునీల్ గురప్ప, రాము, రాజు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్సీ కేంద్రాలు ప్రారంభం




**ధర్మవరం, జూలై 27. అక్షరటైమ్స్:-** ధర్మవరం మండలం పరిధిలోని రేగాటిపల్లి, వసంతపురం గ్రామాలలో బీఆర్సీ కేంద్రాలు ప్రారంభించారు. సోమవారం సీటిడ ఐవో డీపీఎం ఆదేశాల మేరకు ఎస్పీఎం డాక్టర్. నవీన్ సూచనలు మేరకు పై గ్రామాలలో ప్రారంభించామన్నారు. ఎన్ఎఫ్ఏ మల్లికార్జున మాట్లాడుతూ ప్రతి రైతు కు ప్రకృతి వ్యవసాయానికి కావలసిన ఉత్పత్తులు, ద్రావణాలు, కషాయాలు, నవధాన్యాలు ఈ కేంద్రం లో అందుబాటులో ఉంటాయన్నారు. రైతులు రసాయనక ఎరువులు వాడకుండా వీటి ద్వారా పంటలకు పిచికారి చేస్తే ఖర్చు తగ్గి ఆదాయం చేకూరుతుందన్నారు. ఎఫ్ఎమ్టీడిటీటీ ఆదినారాయణ, ఎంఎంఎల్ఎఫ్ లు హరిత, ప్రసన్న, ఐసిఆర్పీ నాగరత్న, అనిత, రైతులు సునీతమ్మ, రమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు డిజిటల్ పొదుపు భద్రతపై అవగాహన

**ప్రత్యేక యాప్ వినియోగంపై 20వ వార్డులో ర్యాలీ..**

**మహిళలందరూ ఉపయోగించుకోవాలని పిలుపు**



**కదిరి,జూలై27.అక్షరటైమ్స్:-** డ్వాక్రా సంఘాల మహిళలు పొదుపుగా కూడబెట్టే నగదు మొత్తాన్ని సురక్షితంగా డిజిటల్ విధానంలో భద్రపరుచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రత్యేక మొబైల్ యాప్‌ను ప్రతి మహిళ వినియోగించుకోవాలని 20వ వార్డులో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల మహిళలకు యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. మహిళల ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకత, పొదుపు సొమ్ముకు భద్రత, డిజిటల్ సేవలను సులభంగా పొందేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపకల్పన చేసిన ఈ ప్రత్యేక యాప్‌ను ప్రతి సభ్యురాలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని నిర్వాహకులు సూచించారు. ర్యాలీ సందర్భంగా మహిళలకు యాప్ డౌన్‌లోడ్ విధానం, వినియోగం, డిజిటల్ లావాదేవీల భద్రత, పొదుపు సొమ్ము నిర్వహణపై మెప్మా సిబ్బంది వివరించారు. మహిళల ఆర్థిక సాధికారతకు సాంకేతికతను చేరువ చేయడంలో ఈ యాప్ కీలకంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సాలంకి హనుమంతరావు, ఆర్పీలు, మెప్మా సిబ్బంది, డ్వాక్రా సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఘనంగా ప్రారంభించిన డోర్ టు డోర్ కార్యక్రమం

**225 బూతులో డోర్ టు డోర్ కార్యక్రమం ప్రారంభించిన మండల కన్వీనర్ పి రాజశేఖర్ బాబు**





**నల్లచెరువు,జూలై27.అక్షరటైమ్స్:-** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన రెండేళ్ల పాలన అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంలో భాగంగా నేడు నల్లచెరువు మండలం నల్లచెరువు పంచాయతీలో 225 బూతులు ఘనంగా డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమం ద్వారా గత రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన సేవలను ప్రతి ఇంటికి చేరవేస్తూ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతున్నాము ప్రతి గడపకు ప్రభుత్వం చేసిన మంచి ప్రతి కుటుంబానికి అభివృద్ధి సంక్షేమం గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్లచెరువు మండల కన్వీనర్ పి రాజశేఖర్ ఎక్స్ ఎంపీపీ మాబు సాబ్ ఎక్స్ జెడ్పిటిసి నాగభూషణ్ నాయుడు ఎక్స సర్పంచ్ వాదులపల్లి అబ్దుల్ ఖాదర్ కుండా వెంకటరమణ జి ఎం నాగరాజు కిరణ్ కుమార్ నాయుడు, అంజనప్ప,గుప్తా ప్రసాద్ సతీష్ చౌదరి రాళ్లపల్లి బావాజీ డివి నాగార్జున వర్ల భరత్ కుమార్,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి

**వారిని దర్శించుకున్న : ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



**గుంతకల్,జూలై27.అక్షరటైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరు హరి) :** గుంతకల్ పట్టణం నందు గల కసాపురం పవిత్ర మైన పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి అలాగే అనంతరం అనువంశిక ధర్మకర్తలు కె.సుగుణమ్మ కె.అనంతచార్యులు స్వాగతం పలికారు అనంతరం స్వామి వారి శేష వస్త్రం తీర్థప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్వామివారి దర్శనం చేసుకుని మొదటగా కసాపురం గ్రామం నందు డోర్ టు డోర్ కార్యక్రమం మొదలుపెట్టారు అలాగే ఆయనతోపాటు ఎమ్మెల్యే సోదరుడు గుమ్మను నారాయణస్వామి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు, జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మనూరు వెంకటేష్ పాల్గొన్నారు అలాగే అనంతరం ప్రజల్లో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన మంచి పనుల గురించి తెలియజేసి అలాగే మీకు ఎటువంటి సమస్యలు వచ్చిన నాకు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు శ్కె. రాఘవాచార్యులు , వేద పండితులు,అర్చకులు, పర్యవేక్షకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

**రూ.3.5 లక్షల విలువగల ఎరువులు సీజ్**



**యాడికి,జులై27.అక్షరటైమ్స్:-** యాడికి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలలో గుత్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట రాముడు. ఏవో మహబూబ్ బాషా ఆధ్వర్యంలో సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా శ్రీ వెంకట ఫర్టిలైజర్ దుకాణంలో ఎరువుల వివరాలు పరిశీలించగా ప్రభుత్వాన్ని నిర్దేశిత ధర కన్నా అధిక ధరకు రైతులకు విక్రయిస్తున్నట్లు తెలుసుకొని యూరియా 55. 571 మెట్రిక్ టన్నులు 3.4 లక్షల విలువగల ఎరువులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వెంకట రాముడు మాట్లాడుతూ మండలంలోని డీలర్లు రైతులకు ఎరువులను అమ్మకాలు జరిపేటప్పుడు



తప్పనిసరిగా బిల్లులను ఇవ్వాలని ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ రేట్లకే అమ్మకాలు జరపాలని, ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

# గుంతకల్ డిఎస్పి కి వినపత్రం అందజేసిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జిలకర విక్రమ్



**గుంతకల్,జూలై27.అక్షరటైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరు హరి) :** గుంతకల్ పట్టణ నందు గల ఈరోజు గుంతకల్ డిఎస్పి కి వినపత్రం అందజేసిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జిలకర విక్రమ్ గుంతకల్లు అక్రమంగా గోవధ గోవుల అక్రమ రవాణాల సమర్థవంతంగా అరికట్టి చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలి అలాగే గో రక్షకులకు పై అక్రమ కేసులు నమోదు చెయ్యకుండా చూడాలని గుంటకల్ డి.ఎస్.పి కి జనతా వారధి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో జనతా వారిది గుంతకల్ డివిజనల్ కన్వీనర్ జిలకర విక్రమ్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసముద్రం శ్రీదేవి జనతా వారిది డివిజనల్ కో కన్వీనర్ లక్ష్మణ్ సర్ గుంటకల్ ఇంచార్జ్ కొలిమి రామాంజనేయులు న్యూటన్ పట్టణ అధ్యక్షులు వాసం రవి న్యూటన్ పట్టణ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ నాయకులు పాల్గొన్నారు.

# వానదేవుడా కరుణించు..!

**అమిద్యాలలో వర్షాల కోసం ఎద్దుల ఊరేగింపు**

**వర్షాభావంతో విత్తనాలు వేయలేక ఆందోళన**

**వర్షం కోసం ప్రతిరోజు పూజలు భజనలు చేస్తున్న రైతులు**

**ఉరవకొండ,జులై27.అక్షరటైమ్స్:-** ఖరీఫ్ సీజన్ గడిచిపోతున్నా ఆశించిన మేర వర్షాలు కురవకపోవడంతో ఉరవకొండ మండలం అమిద్యాల గ్రామ రైతులు వరుణదేవుడి కటాక్షం కోసం సంప్రదాయాన్ని ఆశ్రయించారు. తరతరాలుగా వస్తున్న గ్రామీణ ఆచారాన్ని అనుసరిస్తూ ఎద్దులను రంగురంగుల పూలతో, పసుపు, కుంకుమలతో, అందమైన వస్త్రాలతో అలంకరించి, మెడలకు గంటలు కట్టి, తప్పెట్ల మోతలు, హారతులు, భక్తి గీతాల నడుమ గ్రామ ప్రధాన వీధుల్లో ఘనంగా ఊరేగించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పుష్కలంగా పండాలని, గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని రైతులు వరుణదేవుడిని వేడుకున్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో గ్రామంలో వ్యవసాయ పనులు పూర్తిగా నిలిచిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పొలాలను దున్ని విత్తనాలు సిద్ధం చేసుకున్నప్పటికీ, వర్షం లేకపోవడంతో సాగు ప్రారంభించలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఇప్పటికే విత్తనాలు, ఎరువుల కోసం పెట్టుబడులు పెట్టిన రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నా మేఘాలు కనిపించడం తప్ప చినుకులు పడకపోవడంతో తీవ్ర నిరాశలో ఉన్నామని వాపోయారు. రైతుల విశ్వాసం ప్రకారం ఎద్దులను ఊరేగిస్తూ వరుణదేవుడిని ప్రార్థిస్తే మంచి వర్షాలు కురుస్తాయని పెద్దలు చెబుతుంటారని రైతులు తెలిపారు. అదే విశ్వాసంతో గ్రామమంతా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఎద్దుల ఊరేగింపు గ్రామంలోని ప్రతి



వీధిలో సాగగా మహిళలు హారతులు ఇచ్చి, రైతులు నీటి బిందెలతో దారి పొడవున నేటిని పోస్తూ పిల్లలు ఆనందంగా గంతులేశారు. ఊరేగింపు సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. రైతులు "వరుణ దేవుడా... కరుణించు.. మా పొలాలు పచ్చగా కళకళలాడేలా చేయి" అంటూ ప్రార్థనలు చేశారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రైతులు, మహిళలు, యువకులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయాన్ని చాటిచెప్పారు.

# చంద్రబాబు నాయకత్వాన్ని బలపరిస్తేనే రాష్ట్ర భవిష్యత్‌కు భరోసా

**ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే**

**కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి**

**రాయదుర్గం,జూలై27.అక్షరటైమ్స్:-** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలనే లక్ష్యంతో 'ఇంటింటికీ తెలుగుదేశం' (రెండు సంవత్సరాల నమ్మకం, సంక్షేమం అభివృద్ధి) అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. గుమ్మఘట్ట మండలం తాళ్లకేర గ్రామంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారురెండేళ్లలో ఊహించని స్థాయిలో అభివృద్ధికూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రాష్ట్ర ప్రజలు ఊహించని స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. జగన్మోహన్ రెడ్డి రూ.10లక్షల కోట్ల భారీ అప్పు పెట్టిన నయవంచకుడిగా మిగిలిపోయారని విమర్శించారు. అందుకే గత ఎన్నికల్లో ఆ పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పరిపాలనా అనుభవం, సమర్థతతో రాష్ట్రానికి విపరీతంగా నిధులు తీసుకొచ్చి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ చూసినా విస్తారంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలుచేస్తున్నారన్నారు. రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరూ బలపరచాలని విజ్ఞప్తి చేశారు. ఆయన ఈసారి ముఖ్యమంత్రి కాకపోయి ఉంటే రాష్ట్ర పరిస్థితి ఎలా ఉండేదో ఊహించుకోవడానికే భయంగా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు ఆయన



చేస్తున్న కృషిని ప్రజలు గుర్తించాలని కోరారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పింఛన్లను గణనీయంగా పెంచి లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించారన్నారు. పేదల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వారికి అండగా నిలవాలనే మానవతా దృక్పథంతో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేయడం సాధారణ విషయం కాదని, ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్న సమయంలో రెండేళ్లలోనే ఐదు హామీలను అమలు చేయడం చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు భారీగా పెంచడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, దీపం--2, స్త్రీ శక్తి వంటి కార్యక్రమాల ద్వారా వివిధ వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని వివరించారు. అన్నదాత సుఖీభవ ద్వారా రైతు కుటుంబాలకు ఏడాదికి రూ.20వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, 'తల్లికి వందనం' పథకం ద్వారా పాఠశాల విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి రూ.15వేల ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. 'దీపం--2' పథకం ద్వారా అర్హత కలిగిన కుటుంబాలకు ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చెప్పారు. అలాగే 'స్త్రీ శక్తి' పథకం ద్వారా



మహిళలు, బాలికలు, దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సంక్షేమ కార్యక్రమలను ఈ సంక్షేమ కార్యక్రమాలన్నీ ప్రజల జీవితాల్లో ప్రత్యక్షంగా మార్పు తీసుకొచ్చేలా అమలు చేస్తున్నామని అన్నారు. భవిష్యత్ తరాల సంక్షేమం, అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని ప్రజలు బలపరచాలని కాలవ శ్రీనివాసులు కోరారు. ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో మరో 15 ఏళ్ల పాటు రాష్ట్రానికి నాయకత్వం వహిస్తే ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలు తమ కుటుంబాలు, బంధువులు, పిల్లల భవిష్యత్ గురించి ఎలా ఆలోచిస్తారో, రాష్ట్ర భవిష్యత్ కోసం కూడా అదే విధంగా ఆలోచించాలని కోరారు. తమ కుటుంబ క్షేమం కోసం ప్రతిరోజు దేవుణ్ణి ప్రార్థించే సమయంలో చంద్రబాబు కుటుంబం కూడా ఆయురారోగ్యాలతో చిరకాలం ఉండాలని కోరుకోవాలని సూచించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ప్రజలందరూ తమ సంపూర్ణ మద్దతు, ఆశీర్వాదం అందించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాలవ సన్నన్న, పరిశీలకులు గుర్రప్ప,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ధానవేంద్ర, మాజీ కన్వీనర్ గిరిమల్లప్ప, కాలవ భరత్, కెపి దొడ్డి నాగరాజు,కెపి కుంట రాము,రమేష్ కాలువ నాగరాజు,ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో ఏం చేశామో ప్రజలే చెబుతున్నారు

**మీరు ఐదేళ్లలో ఏం చేశారో చెప్పగలిగే ధైర్యం ఉందా**

**ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో పరిటాల సునీత**

**పాపంపల్లిలో రూ.1 కోటి**

**అభివృద్ధి పనులు, వాటర్ ప్లాంట్ ప్రారంభం**

**గ్రామంలో ఇంటింటికీ వెళ్లి**

**సంక్షేమ, అభివృద్ధిని వివరించిన సునీత**

**హంద్రీనీవా గురించి మాట్లాడే**

**నైతిక హక్కు వైసీపీకి లేదన్న సునీత**

**అనంతపురం,జూలై27.అక్షరటైమ్స్:-** రెండేళ్ల కూటమి ప్రభుత్వ హయాంలో మేము ఏం చేశామన్నది ప్రజలే వివరిస్తున్నారని.. మరి ఐదేళ్లలో మీరు ఏం చేశారో చెప్పుకునే ధైర్యం ఉందా అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వైసీపీకి సవాల్ విసిరారు. ఆత్మకూరు మండలం, ముట్టాల పంచాయతీ, పాపంపల్లి గ్రామంలో ఆమె రెండేళ్ల పాలనపై ఇంటింటికీ ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ గ్రామంలోకి స్వాగతం పలికారు. ముందుగా ఆత్మకూరు - పేరూరు ప్రధాన రహదారి నుంచి పాపంపల్లి వరకు 50లక్షల డీఎంఎఫ్ నిధులతో నిర్మించిన బీ.టీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం పాపంపల్లి గ్రామంలో 50లక్షల ఎం.జి ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో నిర్మించిన అంతర్గత సి.సి రోడ్లను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో



అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అనంతపురం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 91అంగన్వాడీ సెంటర్లకు ఇండక్షన్ స్టవ్ లు, వంట పాత్రలు ఎమ్మెల్యే సునీత పంపిణీ చేశారు. అలాగే చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణీ స్త్రీలకు సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి కార్యక్రమంలో భాగంగా రూ.4.50 లక్షల మండల పరిషత్ నిధులతో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఆ తర్వాత ఆమె గ్రామంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఇంటికీ వెళ్తూ రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ రెండేళ్లలో ఎలాంటి పథకాలు వచ్చాయి.. అలాగే గ్రామం, మండలం, నియోజకవర్గం, రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు మీకు తెలుసా అంటూ ఆరా తీశారు. సంక్షేమ పథకాల విషయంలో ప్రజలు పూర్తి స్థాయిలో ఆనందం వ్యక్తం చేశారు. అభివృద్ధి గురించిన కరపత్రాలు అందజేస్తూ ఎమ్మెల్యే సునీత ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాటలాడుతూ ఈ రెండేళ్లలో ఎలాంటి పథకాలు అందించామన్నది ప్రజలే వివరిస్తున్నారన్నారు. పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం



వంటి పథకాల విషయంలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇవే కాకుండా మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీ చేశామన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా పల్లె పండుగ పేరుతో 8వేల కిలోమీటర్ల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. ఈ రెండేళ్లలోనే రాప్తాడు నియోజకవర్గంలో 275కోట్లతో వివిధ పథకాల కింద రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని.. రాయలసీమ ప్రాంతానికి లక్ష కోట్ల వరకు పెట్టుబడులు వచ్చాయన్నారు. మరోవైపు హంద్రీనీవా కాలువను 3800క్యూసెక్కుల వెడల్పు చేసి అన్ని ప్రాంతాలకు నీరు ఇస్తున్నట్టు చెప్పారు. హంద్రీనీవా గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదన్నారు. పేరూరు జలాశయానికి నీరు ఇచ్చే పనులు గత టీడీపీ హయాంలో ఇదే పంచాయతీలో చేపడితే.. గత ఐదేళ్లలో ఒక గంపెడు మట్టి కూడా తీయలేదన్నారు. ఇప్పుడు కూటమి వచ్చాకే మళ్లీ పనులు మొదలవుతున్నాయన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే హంద్రీనీవా గురించి వైసీపీ నాయకులు అసత్యప్రచారాలు చేస్తున్నారని.. ఇలాంటి వాటిని నమ్మవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు.దూ

## ఔషధ గుణాల గని పారిజాతం..

# ఈ పువ్వు ఎన్ని వ్యాధులను తగ్గిస్తుందో తెలిస్తే ఖచ్చితంగా వదిలిపెట్టరు..

సువాసనగల పుష్పాలను అలంకరణ కోసం ఉపయోగిస్తారు. కాబట్టి దీనిని హర్సింగార్ అని కూడా పిలుస్తారు. పారిజాత వృక్షం సుమారు 10 నుండి 11 మీటర్ల ఎత్తు వరకు పెరుగుతుంది. ఇది ఒక చిన్న వృక్షంగా మారుతుంది. పారిజాత వృక్షం అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుందని ఆయుర్వేదం వివరిస్తుంది. దీని ఆకులు, పూలను వివిధ వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు.

పారిజాత పుష్పాలను దేవతార్చనలో మాత్రమే కాకుండా ఆరోగ్యపరంగా కూడా ఇది దివ్యౌమనదిగా పరిగిణిస్తారు. ఈ చెట్టు అనేక ఔషధ గుణాలను కలిగి ఉందని చాలా మందికి తెలియదు. దీని సువాసనగల పుష్పాలను అలంకరణ కోసం ఉపయోగిస్తారు. కాబట్టి దీనిని హర్సింగార్ అని కూడా పిలుస్తారు. పారిజాత వృక్షం సుమారు 10 నుండి 11 మీటర్ల ఎత్తు వరకు పెరుగుతుంది. ఇది ఒక చిన్న వృక్షంగా మారుతుంది. పారిజాత వృక్షం అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుందని ఆయుర్వేదం వివరిస్తుంది. దీని ఆకులు, పూలను వివిధ వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు.

పారిజాత చెట్టు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని పువ్వులను సౌందర్య ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. ఇందులో ఆరోగ్యానికి మేలు చేసే అనేక ఔషధ గుణాలు నిండి ఉన్నాయి. ఆయుర్వేదంలో పారిజాతం మొక్కకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా వాత, కఫ అసమతుల్యత ఏర్పడి, ఆర్థరైటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది. పారిజాత చెట్టు ఆర్థరైటిస్ చికిత్సకు దివ్యౌషధం. దీని ఆకులను ఈ చికిత్స కోసం ఉపయోగిస్తారు. ముందుగా, ఆకులను నీటిలో మరిగించి కషాయం తయారు చేస్తారు. తరువాత దానిని రోగికి నిర్ణీత మొత్తంలో (30 మి.లీ) ఇస్తారు. అదనంగా, పారిజాత ఆకుల పేస్ట్ మోకాలి, కీళ్ల నొప్పులకు అప్లై చేయటం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.




పారిజాత ఆకులు యాంటీఆక్సిడెంట్లుగా, రోగనిరోధక శక్తిని పెంచేవిగా పనిచేస్తాయి. మంచి సువాసనగల ఈ తెల్లని పువ్వులు యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. శరీరాన్ని హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. వాటిలో విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరానికి చాలా ప్రయోజనకరం. ఇంకా, పారిజాత ఆకులను రోగనిరోధక శక్తిని పెంచేదిగా ఉపయోగిస్తారు. దీని ఔషధ లక్షణాలు ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి.

పారిజాత పువ్వుల సువాసన ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇంకా, దాని సువాసన ఇంటి అంతటా వ్యాపించి, సానుకూల శక్తిని తెస్తుంది. ఈ మొక్క నాటిన ఏ ప్రాంతంలోనూ ప్రతికూల శక్తులు ప్రవేశించలేవని నమ్ముతారు. దీని ప్రభావం కుటుంబ సభ్యులందరి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ప్రజాదరణ పొందిన నమ్మకం ప్రకారం, ఇది దీర్ఘాయువును కూడా తెస్తుంది.


# రేపు పామిడిలో 29న గురుపౌర్ణమి మహోత్సవ వేడుకలు

**ప్రఖ్యాతి గాంచిన శ్రీదేవి కూచిపూడి కళాక్షేత్రం**

**వారి బాలికలచే శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు**

**గొప్ప ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శనలు**





**పామిడి,జూలై27.అక్షరటైమ్స్:-** మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని పెన్నానది నడిబొడ్డున వెలసిన శ్రీషిరిడి సాయిబాబా దేవాలయం ఆవరణములో 29 బుధవారం గురుపౌర్ణమి మహోత్సవము సందర్భంగా రాత్రి 8 గంటలకు ప్రఖ్యాతి చెందిన అనంతపురం శ్రీదేవి కూచిపూడి కళాక్షేత్రం వారి బాలికలచే భారత సంప్రదాయమైన ఆధ్యాత్మిక శాస్త్రీయసాంస్కృతిక కూచిపూడి నృత్య ప్రదర్శనతో పాటు గొప్ప ఉచిత పౌరాణిక ప్రదర్శనములు నిర్వహించబడుచున్నవని ఆ దేవాలయ పీఠాధిపతి సనారి వీరయ్యస్వామి పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఆరోజున వేకువ జామున 5 గంటల నుండి వేద పండితులచే అభిషేకములు అర్చనలు సరళీ పూజలు నిర్వహించబడునని, 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు దాదాపు 3,000 మందికి అన్నదాన కార్యక్రమం జరుపుతున్నట్లుగా ఆయన తెలిపారు, తదుపరి గొప్ప నటీనటులచే ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శనములు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.కావున యావన్మంది భక్తాదులు పాల్గొని కార్యక్రమాలన్నీ భక్తిశ్రద్ధలతో నిష్టాగరిష్టులై తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీషిరిడి సాయిబాబా కృపకు పాత్రులు కావలసినదిగా ఆయన కోరారు.

# మా సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటాలు ఆపము: దస్తావేజు లేఖరులు



**ధర్మవరం,జులై27.అక్షరటైమ్స్:-** తమ సమస్యలు పరిష్కరించేంతవరకు తమ పోరాటాలు ఆపము అని దస్తావేజు లేఖలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై నెల 20వ తారీకు నుండి 31వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖరులు తలపెట్టిన పెన్ డౌన్ కార్యక్రమం ఎనిమిదో రోజు చేరుకుంది. ఇందులో భాగంగా పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయానికి దస్తావేజులేఖర్లతో కలసి వెళ్లి జీవో నెంబర్ 396 ను రద్దు చేయాలని తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్కు అందజేయడం జరిగిందన్నారు. మన సమస్యలు పరిష్కారమే ఇంతవరకు ఐక్యమత్తంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దస్తావేజులేఖర్ల సంఘం అధ్యక్షులు జావిద్, ఉపాధ్యక్షులు భాస్కర్, సెక్రటరీ మహేంద్ర, జాయింట్ సెక్రెటరీ నాగార్జున, సభ్యులు సుధాకర్, ధను, గోపి, వెంకటేష్, రామాంజనేయులు, కీర్తి ,తదితర దస్తావేజులేఖరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు సంపూర్ణ మద్దతు లభిస్తోంది

**ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్**

**పోతులనాగేపల్లి గ్రామంలో ఇంటింటికీ వెళ్లిన పరిటాల శ్రీరామ్**

**పథకాల విషయంలో ప్రజల సంతృప్తి.. పలు సమస్యలపై విజ్ఞప్తులు**





**ధర్మవరం,జులై27.అక్షరటైమ్స్:-** కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనకు ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం మండలం పోతులనాగేపల్లిలో ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి.. రెండేళ్లలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పథకాల విషయంలో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల పింఛన్లు, తల్లికి వందనం పథకంకి సంబంధించిన కొన్ని సమస్యలను శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే వాటి గురిం...

# జేసి ఉమాదేవి జన్మదిన సందర్భంగా వృద్ధాశ్రమాల్లో అన్నదానం

**శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య**

**తాడిపత్రి/టౌన్,జూలై27.అక్షర టైమ్స్:-** జేసి కుటుంబ సభ్యరాలు జేసి ఉమాదేవి జన్మదినాన్ని పురస్కరించుకుని తాడిపత్రి, అనంతపురంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తాడిపత్రిలోని శివకృష్ణ సాయి వృద్ధాశ్రమం, శ్రీనివాసపురంలో శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య ఆధ్వర్యంలో మిత్రబృందం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇదే సందర్భంగా అనంతపురం కురుగుంటలోని అందుల ఆశ్రమంలోనూ వృద్ధులకు అన్నదానం చేసి జన్మదినాన్ని సేవా దృక్పథంతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా బుల్లెట్ లింగమయ్య మాట్లాడుతూ.. తాడిపత్రి ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా ముందుగా గుర్తుకు వచ్చే కుటుంబం జేసి కుటుంబమేనని పేర్కొన్నారు. ప్రజల పట్ల అపారమైన ఆప్యాయత, సేవాభావంతో ముందుండే జేసి ఉమాదేవి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో వృద్ధాశ్రమాల వాసులకు ప్రేమతో భోజనాలు వడ్డించి వారి ఆశీర్వాదాలు అందుకున్నారు. జేసి ఉమాదేవి, మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలతో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని వృద్ధాశ్రమ వాసులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ సభ్యులు, బుల్లెట్ లింగమయ్య మిత్రబృందం, స్థానికులు, సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

